


## సీతారామ ప్రాజెక్ట్
# పనుల పూర్తి లక్ష్యం
2

ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రులు

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 17 | జూలై | 2026 | పేజీలు: 08




## ప్రగతి పతాకగా
# భువనగిరి

**50 కోట్లతో సంగెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం**

**గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

స్థానిక ఎమ్మెల్యేగా ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే సంగెం, బోలేపల్లి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అన్ని కాలాల్లో సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సుమారు రూ.50కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ బ్రిడ్జికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనా ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారని, రాష్ట్ర రోడ్లు ఄ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభమయ్యేలా సహకరించారని ఎమ్మెల్యే తెలిపారు.

**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలం సంగెం--బోలేపల్లి గ్రామాల మధ్య మూసి నదిపై నిర్మించనున్న సంగెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. పనులు ప్రారంభించే ముందు భీమలింగం కట్ట వద్ద శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ..మిగతా 2లో



## సర్కార్ బడుల్లో
# కార్పోరేట్ విద్య

**విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పాపన్నపేటలో మత్స్యకారులకు సభ్యత్వ కార్డుల పంపిణి**

**కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ**

**మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**



**మెదక్, అక్షిత బ్యూరో:** మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మెదక్ పట్టణంలోని 12వ వార్డులో ఉన్న టీజీటిడబ్ల్యూయూ ఆర్‌జేసీ (బాలికల) కళాశాలలో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. విద్యార్థినుల సౌకర్యార్థం నిర్మించనున్న హాస్టల్ భవనం, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, సీసీ రోడ్లు, యార్డ్ లైటింగ్ వంటి మౌలిక వసతుల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ "ప్రభుత్వ ..మిగతా 2లో

## ప్రగతి పనుల్లో
# అలసత్వం వద్దు



**ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** జిల్లాలో చేపడుతున్న గ్రామీణాభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వ ..మిగతా 2లో

## రూ.100 కోట్లతో
# 'అర్లీ బ్రిడ్జి' పనులు





**భవిత భవనం, కేజీబీవీలో అదనపు వసతులు**

**ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**దివ్యాంగులకు సహాయక ఉపకరణాల పంపిణీ**

**లోకేశ్వరం, అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం అభివృద్ధి పనుల పండగ వాతావరణం సంతరించుకుంది. ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ..మిగతా 2లో

## సీతారామ ప్రాజెక్ట్ పనుల పూర్తి లక్ష్యం

### ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రులు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం యాతాల కుంట వద్ద సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తదితరులు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు, పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జిల్లా కలెక్టర్ దివాకర్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రభుత్వ అన్ని శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. సత్తుపల్లి, కల్లూరు ఎఎంసి చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, సత్తుపల్లి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం సర్పంచ్ లు, నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కమిటీ, మహిళా, యూత్, యన్ ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సత్తుపల్లి నియోజకవర్గ ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. సత్తుపల్లి పట్టణం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సత్తుపల్లి నియోజకవర్గంమ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీగా కార్ ర్యాలీ తో యతాలకుంట సీతారామ ప్రాజెక్ట్ పరిశీలనకు, మంత్రులకు ఘన స్వాగతం పలికారు.ప్రాజెక్ట్ పరిశీలన అనంతరం జరిగిన సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్ పై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రగతి పతాకగా భువనగిరి



మొదటి పేజీ తరువాయి...

నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యేగా ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే సంగెం, బోలేపల్లి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అన్ని కాలాల్లో సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.సుమారు రూ.50కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ బ్రిడ్జికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనా ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారని, రాష్ట్ర రోడ్లు ు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభమయ్యేలా సహకరించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, ఈ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం నిర్మాణ పనులను ప్రారంభించామని ఎమ్మెల్యే వెల్లడించారు.భువనగిరి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి సరితారాణి, భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో 'అర్లీ బ్రిడ్జి' పనులు



మొదటి పేజీ తరువాయి...

శ్రీకారం చుట్టారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే రామారావు పటేల్, మాట్లాడుతూ మండల ప్రజల దశాబ్దాల కల అయిన అర్లీ బ్రిడ్జి (రోడ్డు, వంతెన) నిర్మాణానికి దాదాపు రూ.100 కోట్ల నిధులు మంజూరయ్యాయని కీలక ప్రకటన చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తయిందని, అతి త్వరలోనే పనులు వేగంగా ప్రారంభం కాను న్నాయని వెల్లడించారు. అలాగే, ఈ ప్రాంత రైతాం గానికి సాగునీరు అందించే పిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిని వివరిస్తూ, సాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దివ్యాంగులకు ఆసరా మండల కేంద్రంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన భవిత భవనాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో దివ్యాంగులకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఎలక్ట్రికల్ సామగ్రి,



వివిధ సహాయక ఉపకరణాలను చేతుల మీదుగా పంపిణీ చేశారు.విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నాబార్డ్ నిధులు రూ.45.12 లక్షల వ్యయంతో చేపట్టిన అదనపు మౌలిక సదుపాయాల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగ వికాసానికి, ముఖ్యంగా బాలికల విద్యకు పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

అదేవిధంగా, గోడిసెర గ్రామంలోని పాఠశాల చుట్టూ రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడను సైతం ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.గ్రామాల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఎలాంటి రాజకీయ, ఇతర పక్షపాతాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం.నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే మా లక్ష్యం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, దివ్యాంగుల సంక్షేమం, విద్యా రంగం, రవాణా సౌకర్యాలు, సాగునీటి ప్రాజెక్టులు మరియు గృహ నిర్మాణ రంగాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,మండల, గ్రామ స్థాయి నాయకులు, లబ్ధిదారులు,విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతి పనుల్లో అలసత్వం వద్దు

మొదటి పేజీ తరువాయి...

ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వ యంతో, నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఎల్పీవోలు, డీపీఎంలు, ఎంపీ డీవోలు, ఎంపీఓలు, ఏపీఓలు, ఏపీఎంలు, పంచాయ తీరాజ్ ఈఈలు, డీఈలు, ఏఈలు తదితర అధికారు లతో వివో భవనాలు, గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు, పాఠశాల మరుగుదొడ్లు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌లు, వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్, కల్వర్టులు, డ్రైనేజీ పనులు, ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాలు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై మండలాల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జిల్లాలో వివో భవనాల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ల




నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిరంత రాయంగా సురక్షిత తాగునీరు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలల్లో ఉన్న మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో వినియోగానికి అనుకూలంగా ఉండేలా స్ట్రీమ్‌లైన్ చేయాలని, మరుగు దొడ్లు అవసరమైన పాఠశాలలకు కొత్త టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించిన అంచనా ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. అలాగే అవసరమైన పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు అంచనా ప్రణాళికలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గ్రామీణాభి వృద్ధిలో ఎంపీడీవోల పాత్ర అత్యంత కీలకమని , మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. డివిజన్ స్థాయిలో డివిజనల్ పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి అభివృద్ధి పనిని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఫ్లాగ్‌షిప్ కార్యక్రమా లకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు బాధ్యతాయు తంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, డీఆర్‌డీఓ జ్యోతి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, ఇన్‌చార్జి సీపీఓ జగదీష్, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో కార్పోరేట్ విద్య

మొదటి పేజీ తరువాయి...

విద్యాసంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చేయడానికి సీఎం నాయకత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. బాలికలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవసరమైన అన్ని సౌకర్యాలను దశలవారీగా కల్పిస్తాం. మెదక్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నాం అని అన్నారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే వినియోగిస్తాం. ఈ కళాశాలకు భవిష్యత్తులో మరిన్ని అవసరాలు ఉన్నా వాటిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాపన్నపేట మండలం పోడుచంపల్లి గ్రామంలో మత్స్యకార సంఘ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను ప్రారంభించి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

తర్వాత పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ



పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి. ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక, వైస్ చైర్‌పర్సన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు అనీస్ ఫాతిమా, హరిత, గంట సంపత్, రామకృష్ణ, గౌస్, నర్సింలు, కో-ఆప్షన్ సభ్యుడు తాహెర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, నాయకులు రాగి అశోక్, భూపతి రాజు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హుడికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటాలకు చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, కమిషన్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.

జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతి, అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు, ఛార్జిషీట్ల దాఖలు, బాధితులకు పరిహారం చెల్లింపు తదితర అంశాలపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వివరాలు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, కులాంతర వివాహాల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద జాబ్‌కార్డుదారులకు కల్పిస్తున్న ఉపాధి వంటి అంశాలను సమీక్షించారు.



ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఆలస్యం లేకుండా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేసి బాధితులకు పరిహారం సకాలంలో అందేలా చూడాలని సూచించారు. ప్రతి నెల చివరి వారంలో మండల స్థాయిలో సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి తగిన పని దినాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన అభివృద్ధి నిధులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే ముఖ్యమంత్రితో మాట్లాడి విడుదలయ్యేలా కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ కామన్ మెనూ అమలు చేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, కులాంతర వివాహాల ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 4,306 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎస్సీ, ఎస్టీ కూలీలకు ఉపాధి కల్పనలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందన్నారు. బ్యాంకుల ద్వారా 199 ద్విచక్ర, త్రిచక్ర విద్యుత్ వాహనాలను ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోందని, వివిధ దశల్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 60 సంవత్సరాలు పూర్తి చేసిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### రామన్నపేటలో బీసీ విద్యార్థి సంఘం మహాధర్నా



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జీవో నెం.9, ఆర్ఆర్ యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రామన్నపేటలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు పోలీసులతో వాగ్వాదం జరిగినప్పటికీ అనంతరం ధర్నా శాంతియుతంగా ముగిసింది. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన సుమారు రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని, కళాశాలలు ఫీజులు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇవ్వబోమని వేధిస్తున్నాయని అన్నారు. ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ వంటి కోర్సుల పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్ ఛార్జీలను పెంచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హ విద్యార్థికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై దృష్టి సారించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు అక్కెనపల్లి సైదులు, బీజేపీ కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, యూత్ నాయకుడు ఊరెళ్ల మహేష్, బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ, బీఆర్ఎస్ నాయకుడు సురేష్తో పాటు మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దు

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సర్ ప్రక్రియపై బిఎల్ఏలకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా అలసత్వం వహించరాదని స్పష్టం చేశారు. బూత్ స్థాయిలో ఒక్క ఓటరుకూడా నష్టపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆయన సూచించారు. “సమయం ఉంది కదా అని అలసత్వం వహిస్తే ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉంది” అని హెచ్చరించారు. అత్యధిక శాతం సర్ ప్రక్రియ పూర్తి చేసిన సయ్యద్ ముస్తాక్ అలి ని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు సాయి బాబా, రాములు యాదవ్, మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్ , వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వర్షాలు కురవాలని బొడ్రాయి తల్లికి జలాభిషేకం

### బొడ్రాయి తల్లి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

**కోదాడ అక్షిత ప్రతినిధి:** సకాలంలో వర్షాలు కురవాలని బొడ్రాయమ్మ తల్లి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు ..గురువారం వారి ఆధ్వర్యంలో బొడ్రాయమ్మ తల్లికి జలాభిషేకం పట్టణ ప్రజలచే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు, పట్టణ ప్రజలు ఆనందంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టినట్టు



వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, నూనె సులోచన , నెమ్మాది దేవమని ,రామ్ శెట్టి కృష్ణవేణి ,రంగు శిరీష, వివిధ పార్టీల నాయకులు పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి వెంకటనారాయణ, రామినేని శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు ఎండి కాజా, ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులు వట్టివేళ్ల రవీందర్ రెడ్డి కౌన్సిలర్స్ తోట జ్యోతి శ్రీనివాస్ గంధం బాలేంద్ర పాండు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, చీమ నరేష్ , పి ఏసు పాదం, కర్రీ సుబ్బారావు, నరసయ్య, ఒంటి పులి శ్రీను ,ఉప్పుగళ్ళ శ్రీనివాస్, పందిరి సత్యనారాయణ, జిల్లేపల్లి నాగేశ్వరరావు, వేముల రాముడు, తోట వెంకటేశ్వర్లు, సుంకర సత్యనారాయణ మురళి పుల్లయ్య , ఓం శ్రీనివాస్ మరియు పురపాలక సంఘం సభ్యులు కమిటీ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

**సమయ పాలన పాటించాలన్న జిల్లా కలెక్టర్ కే. హైమావతి...**



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** సీజనల్ వ్యాధులకు సంబంధించి మెడిసిన్, పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలు వీటి బారిన పడకుండా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి డాక్టర్లను ఆదేశించారు. గురువారం రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా మెడిసిన్, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, పిఎచ్ సి పరిధిలోని యుపిహెచ్ సి లో ఏఎన్ఎం, సూపర్వైజర్ ల ద్వారా ప్రజల్లో సీజనల్ వ్యాధులకు సంబంధించి అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ కు ఆదేశించారు. ఓపి ఎంత, ఆసుపత్రి సిబ్బంది అందరూ వచ్చారా ఆరా తీస్తూ అటెండెన్స్ లీవ్ లేటర్లు, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. రోజు 50నుండి 60 ఓపీ ఉంటుందని అందరూ వచ్చారని ఏం ఓ కలెక్టర్ కి తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. పిహెచ్ సి వచ్చిన రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు. వైద్యులు అందించిన మందులు, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు.

## ప్రభుత్వ నిర్ణీత ధర 1350 రూపాయలకే కోరమండల్ బస్తాలను విక్రయించాలి

**వంగ రాజేశ్వర్ రెడ్డి**



**నంగునూరు అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో కొందరు వ్యాపారులు కోరమాండల్ డీఏపీ ఎరువుల బస్తాలపై ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు వంగ రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తెలపడంతో వెంటనే స్పందించి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆయన నేరుగా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోరమాండల్ డీఏపీ బస్తాను రూ.1350 లకే ఎటువంటి అదనపు లింకు లేదా 'అటాచ్మెంట్' వస్తువులు లేకుండా విక్రయించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రైస్ డిస్ప్లే బోర్డులు తప్పనిసరి రైతులకు స్పష్టత మరియు పారదర్శకత చేకూరేలా ప్రతి ఎరువుల దుకాణం వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు అమ్మితే ఊరుకునేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నియోజకవర్గ రైతాంగానికి పెద్ద ఎత్తున ఊరట లభించనుంది. రైతు సంక్షేమమే ధ్యేయంగా తక్షణమే స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి గారి చొరవ పట్ల నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వెంటనే ఏకరూప దుస్తులు అందించాలి

**మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫారాలు) అందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య విమర్శించారు.

రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇస్కిల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన వారు విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు సమయానికి యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, ఇతర అవసరమైన సామగ్రిని అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. యూనిఫారాలు ఆలస్యమవడంతో తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించి, ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందేలా మెనూను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గుడ్లు, పండ్లు, ఆకుకూరలు, పప్పు, పాలు వంటి పోషకాహార పదార్థాలను క్రమం తప్పకుండా



అందించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వ్యకాస నాయకులు బల్గురి అంజయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ గన్నెబోయిన విజయభాస్కర్, సీఐటీయూ మండల కార్యదర్శి గొరిగే సోములు, నాయకులు గంటెపాక శివకుమార్, మేడబోయిన శ్రీనివాస్, నీల ఐలయ్య, అప్పం సురేందర్, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బోధన సామాగ్రిని సంరక్షించడం ద్వారా విద్యార్థుల అభ్యాస, నాణ్యత మరింత బలోపేతం

**విద్యాభివృద్ధి కార్యక్రమాలను అభినందించి**

**బీరువాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ సి వెంకటేశ్వర్లు**




**ఇటిక్యాల అక్షిత న్యూస్:** మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల (చాగాపురం) నందు ఉపాధ్యాయులు ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తించి ప్రతి తరగతి ఉపాధ్యాయునికి ప్రత్యేకంగా ఒక బీరువా చొప్పున మొత్తము దాదాపుగా 40 వేల రూపాయలు విలువ గల ఆరు (6) బీరువాలను మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కాంతయ్య తయారు చేయించడం జరిగింది.

వివరాలలోకి వెళితే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు రూపొందించే (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మరియు ఇతర బోధన సామాగ్రి ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయి. ఇటువంటి విలువైన బోధన వనరులను భద్రంగా భద్రపరచుకోవడానికి ఉపాధ్యాయులు ఎదుర్కొనే ఇబ్బందులను గొప్ప మనసుతో గుర్తించిన ఇటిక్యాల మండలంలోని చాగాపురం మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కాంతయ్య ప్రతి తరగతి ఉపాధ్యాయునికి ప్రత్యేకంగా ఒక బీరువా చొప్పున మొత్తం దాదాపుగా 40 వేల రూపాయలు విలువ గల ఆరు(6) బీరువాలు తయారు చేయించడం జరిగింది.

ఈ బీరువాల ద్వారా ఉపాధ్యాయులు తాము స్వయంగా తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వర్క్షీట్లు, చార్టులు, ఫ్లాష్ కార్డులు, గణి తం మరియు భాషా బోధన కిట్లు, విద్యార్థుల ప్రాజెక్టుల రికార్డులు తదితర విద్యా సామాగ్రిని క్రమబద్ధంగా, సురక్షితంగా నిల్వ చేసుకునే అవకాశం కలిగి ఉండటానికి దీనివల్ల అవసరమైన సమయంలో ఉపాధ్యాయులకు బోధన సామాగ్రి సులభంగా అందుబాటులో ఉండి, తరగతి గది బోధన మరింత సులభతరంగా ప్రభావవంతంగా సాగటానికి ప్రత్యేకించి చొరవ తీసుకొని ఈ బీరువాలను తయారు చేయించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కాంతయ్య తెలియజేశారు.

ఈ వినూత్న కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి పాఠశాల కుటుంబానికి ఎంఈఓ వెంకటేశ్వర్లు ప్రత్యేకించి అభినందనలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారత ఓటర్ సమగ్ర సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్**



**తుంగతుర్తి, అక్షిత ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశా అనుసరం తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియను చేపట్టింది. తెలంగాణలో ఆగస్టు 3వరకు పొడిగించింది సంబంధించిన సర్వే ఎన్యుమరేషన్ ప్రక్రియ జూన్ 25 నుండి ప్రారంభమైంది. ఈ ప్రక్రియ ద్వారా నకిలీ, మరణించిన మరియు అర్హత లేని ఓటర్లను తొలగించడం దీని ముఖ్య ఉద్దేశం జాబితాను 2002 నాటి ఓటర్ల డేటాతో లింకు చేస్తున్నారు. దీనివల్ల చిరునామాలు మారిన వారు, ఒకే కుటుంబంలో డూప్లికేట్ ఓట్లు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి అని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ టీం లీడర్ గంటా బిక్షపతి కార్యక్రమంలో మాట్లాడినారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునేవారు, యువత తమ తల్లిదండ్రుల వివరాలను కచ్చితంగా అందించవలసి ఉంటుంది. ఈ వివరాలు ఇస్తేనే కొత్త ఓటు నమోదు అవుతుంది. బి ఎల్ ఓ అధికారులు ప్రతి ఇంటికి వచ్చి ఫారాలు సేకరిస్తారు అని కాళ రూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలోగ్రామ బి ల్ ఓలు, హెల్త్ డిపార్టు వారు తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, టీం లీడర్ గంటా బిక్షపతి, సాంస్కృతిక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, కళాకారు గడ్డం ఉదయ్, పల్లెల లక్ష్మణ్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, నేమ్మది ప్రవంతి, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి చేతులకు అంటిన మట్టి దందా..

**గొర్లవీడులో రాజ్యమేలుతున్న అక్రమ మట్టి దందా**

**పెద్ద చెరువును తోడేస్తున్న అక్రమార్కులు**

**అధికార పార్టీ అండదండలు ఉన్నాయని ప్రచారం చేసుకుంటున్న కేటుగాళ్లు**

**చిన్న పిల్లలను అడ్డుపెట్టుకుని దందా నడుపుతున్న వైనం**

**మైనర్లతో మట్టి ట్రాక్టర్లను నడిపిస్తున్న అక్రమార్కులు**

**ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జోరుగా నడుస్తున్న అక్రమ మట్టి దందా**







**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలోని పెద్ద చెరువును అక్రమార్కులు యథేచ్ఛగా తోడేస్తున్నారు..

ఎలాంటి పర్మిషన్లు లేకుండానే ఇందిరమ్మ ఇల్లు పేరు చెప్పుకొని చెరువు మట్టిని బయట అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.. అధికార పార్టీ అండదండలు ఉన్నాయని చెప్పుకుంటూ జేబులు నింపుకుంటున్నారు..

రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు పెట్టీ వందలాది ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నారు..ఇంత జరుగుతున్న అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అనేక విమర్శలకు తావిస్తోంది..

**చెరువును గుల్ల చేస్తున్న మట్టి మాఫియా**

అధికార పార్టీ నాయకుని పేరు చెప్పుకొని మట్టి మాఫియా నాయకులు పెద్ద చెరువును ఇష్టమున్నట్లు జేసీబీ తో తోడటం వల్ల చెరువులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.. ఇలా చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ప్రజల అవసరాల కోసం అని చెప్పి చెరువు మట్టిని అమ్ముకుంటున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు..ఎంతో అందంగా ఉండే తమ ఊరు చెరువును మట్టి మాఫియా గుంతల మయం చేసిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు..ఓ పద్ధతి లేకుండా తమకు నచ్చినట్టు చెరువును తోడుతుండటంతో ఆ ప్రదేశమంతా బండలు తేలి పెద్ద పెద్ద గుంతలుగా మారుతున్నాయన్నారు..

**మైనర్లతో ట్రాక్టర్ లను నడిపిస్తున్న అక్రమార్కులు**

గొర్లవీడు లోని పెద్ద చెరువులో మట్టి తరలిస్తున్న దృశ్యాలను చూస్తుంటే గుండె కలుక్కుమంటోంది.అక్రమ సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్న మట్టి మాఫియా చిన్న పిల్లలతో ట్రాక్టర్లను నడిపిస్తోంది..నిండా 15 సంవత్సరాలు లేని పిల్లలతో కూడా వాహనాలను నడిపిస్తూ వారి జీవితాలను ప్రమాదంలోకి నెడుతుంది..అక్కడ ట్రాక్టర్లు నడిపే వారు ఎక్కువ శాతం మైనర్లు కావడం ఆందోళన కలిగిస్తున్న అంశం..ముక్కుపచ్చలారని చిన్నారులకు వాహనాలను అది కూడా మట్టి తరలించే పని ఇస్తుండటంతో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు..పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..






**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు- భూపాలపల్లి తహసిల్దార్ లక్ష్మీరాజయ్య**

అనుమతులు లేకుండా చెరువుల నుండి మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య అన్నారు.. పెద్ద చెరువు నుండి మట్టి తరలిస్తున్న విషయం తెలుసుకొని అధికారులు అక్కడికి చేరుకొని లోపే అక్కడి నుండి అందరూ పరారయ్యారని,అనుమతులు లేకుండా మట్టి తరలిస్తూ వాహనాలు పట్టుబడితే వాటిని సీజ్ చేస్తామని తహసిల్దార్ హెచ్చరించారు..

## రోగులకు వైద్యంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూపర్వైజర్ కు షో కాజ్ నోటీస్**



**యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలతో పాటు రోగులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.గురువారం మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.... ఆసుపత్రిలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, వైద్య సేవలు , పరిశుభ్రత, రోగులకు అందుతున్న సేవలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముందుగా ఇన్‌పేషెంట్ వార్డులను పరిశీలించిగా, వార్డుల్లోని బెడ్‌షీట్లు సరిగ్గా లేకపోవడం గమనించి సంబంధిత సూపర్‌వైజర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేసారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, బెడ్‌షీట్లను ఎప్పటికప్పుడు మార్చి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. "బెడ్‌షీట్లు అపరిశుభ్రంగా ఉంటే రోగులు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎలా వస్తారు" అంటూ వైద్యులు, సిబ్బందిని ప్రశ్నించారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రిలో ప్రతి రోజు ఎంతమంది ఓపీ రోగులు వస్తున్నారు, వారికి ఏయే మందులు అందిస్తున్నారు, అవసరమైన రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రోగుల వివరాలు, చికిత్స, పరీక్షల సమాచారం అంతా ఈ–ఆరోగ్యం యాప్‌లో సకాలంలో నమోదు చేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వివరాన్ని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నవీకరించాలని ఆదేశించారు.ఈ నెలలో ఎన్ని ప్రసవాలు ఉన్నాయో, గర్భిణీ స్త్రీలను ఏ విధంగా ట్రాక్ చేస్తున్నారని ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరిగాయి, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరిగాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లిన గర్భిణీలు ఏ కారణాలతో వెళ్లారో కూడా ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు, అత్యవసర వైద్య సేవలు, అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సిబ్బంది తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలు, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం వైద్య సిబ్బంది బాధ్యత అని అన్నారు .ఆసుపత్రి పరిసరాలలో ఉన్న మంచి నీటి ట్యాంక్ వృధాగా నీరు నిలిచి ఉండటంతో వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చెసి ట్యాంక్ ని, ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయుంచాలని, వాటర్ ట్యాంక్ క్లీన్ చేసి వాడకంలోకి తీసుకవచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో రోడ్డు విస్తీరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**




**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీలో రోడ్డు పనులు నత్తనడకన నడుస్తుండడం వల్ల చౌటుప్పల్ వ్యాపారస్తులు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..రోడ్డు పనులు జాప్యం కావడం వల్ల ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అదేవిధంగా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.రోడ్డు వెంట ఉండే చిరు వ్యాపారస్తుల వ్యాపారాలు నడవక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వీలైనంత త్వరగా రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను అందజేసిన భద్రాచలం ఎమ్మెల్యే

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే**

**డా, తెల్లం వెంకట్రావు...**



**భద్రాచలం అక్షిత న్యూస్ :** భద్రాచలం గర్ల్స్ హైస్కూల్లో విద్యాశాఖ -- సమగ్ర శిక్ష, తెలంగాణ అలింకో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు చేతుల మీదగాపంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులు విద్యలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని అన్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు, సహాయక ఉపకరణాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. విద్యతోనే దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, పడిసిరి శ్రీనివాస్, పిలక వెంకటరమణరెడ్డి, వార్డు సభ్యులు బొంత రమణ, బందారు శరత్, ఇనుముల అశోక్, ఇర్పా అనసూయ, యూత్ నాయకులు ఎడారి ప్రదీప్, గాడి విజయ్, ఆకుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో హిందూ అమ్మాయిల మిస్సింగ్ కేసులపై వేగవంతంగా విచారణ జరపాలి

### అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి ఎస్.ఐ.ఆర్ లో తొలగించే విధంగా కలెక్టర్, సిపి చర్యలు చేపట్టాలి

### జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ లో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి వారిని ఎస్.ఐ.ఆర్ లో నమోదు కాకుండా చూడాలని, అలాగే వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మరియు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన హిందూ అమ్మాయిల మిస్సింగ్ కేసుల అంశాల పై కూడా జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ బూత్‌లలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహణలో భాగంగా బీఎల్ఓలకు తగిన భద్రత కల్పించి ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా కరీంనగర్ లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి వారి స్థావరాల పై సమగ్ర తనిఖీలు చేపట్టి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ అమ్మాయిల మిస్సింగ్ కు సంబంధించి అనేక కేసులు నమోదయ్యాయని, ఈ కేసుల పై కూడా సమగ్ర దర్యాప్తు వేగవంతంగా చేపట్టి బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చూడాలని సీ.పీ ని జనసేన పార్టీ పక్షాన బేతి మహేందర్ రెడ్డి కోరారు.

## 2 లక్షల ఎల్.ఓ.సి అందజేసిన బీజేపీ నేతలు కుంట తిరుపతి, కడార్ల రతన్



**కరీంనగర్ అక్షిత న్యూస్:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎలగందుల గ్రామానికి చెందిన తడెం రాజయ్య ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం స్పందించింది.

తడెం రాజయ్య ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆయనకు అవసరమైన 'లామినెక్టమీ ప్లస్ ఎక్సిషన్' చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎల్.ఓ.సి జారీ చేసింది. ఈ మేరకు గురువారం ఈ మంజూరు పత్రాలను కొత్తపల్లి మండలం బీజేపీ అధ్యక్షుడు కుంట తిరుపతి, మాజీ అధ్యక్షుడు కదర్ల రతన్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోనాల నరేష్, నార్ల రాములు తదితరులు బాధితునికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ

## ప్రణాళికను వెంటనే అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా




**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ వానాకాలానికి సంబంధించి అత్యవసర ప్రత్యామ్నాయ పంటల (కంటింజెన్సీ క్రాప్ ప్లాన్) కార్యాచరణ ప్రణాళికను వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో ఎల్ నినో ప్రభావంవల్ల జిల్లాలో ఆశించినంత వర్షాలు లేనందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు అందించాలని తెలిపారు.

వర్షాలు ఆలస్యమవుతున్న పరిస్థితుల్లో వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా తక్కువ నీటితో సాగు చేయగల పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. పంటల మార్పిడి ద్వారా రైతులకు ఆర్థిక ప్రయోజనం కలగడంతో పాటు భూసార పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణకు కూడా తోడ్పాటు లభిస్తుందని అన్నారు.

కోయిల్‌సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలను సమీక్షించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న సాగునీటిని దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కాలువల ద్వారా నీటి సరఫరా తగ్గితే వాటిపై ఆధారపడిన బోర్‌వెల్లు కూడా ప్రభావితమవుతాయని, విచక్షణారహితంగా బోర్‌వెల్లు తవ్వడం శాశ్వత పరిష్కారం కాదని పేర్కొన్నారు. నీటి వినియోగంలో స్థిరమైన, బాధ్యతాయుతమైన విధానాలు పాటించాలని సూచించారు.

వ్యవసాయ అధికారులు ప్రతి మండలంలో గ్రామసభలు నిర్వహించి రైతులతో నేరుగా చర్చించాలని, ఇప్పటికే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి విజయవంతమైన రైతులను గుర్తించి వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు తోటి రైతుల అనుభవాలను ఎక్కువగా విశ్వసిస్తారని, అందువల్ల విజయవంతమైన రైతులను ఆదర్శంగా నిలపాలని సూచించారు. రాబోయే రోజుల్లో తాను కూడా ఎంపిక చేసిన మండలాలను సందర్శించి రైతులతో సమావేశమవుతానని తెలిపారు.

అంతకుముందు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలను కలెక్టర్కు వివరించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది ఋతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించాయని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను మూడు దశల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. వర్షపాతం, భూగర్భ జలాల లభ్యత, చెరువులు, కాలువల ద్వారా సాగునీటి అందుబాటును నిరంతరం సమీక్షిస్తూ రైతులకు అనువైన పంటలపై మార్గదర్శకాలు అందజేస్తామని చెప్పారు. తక్కువ వ్యవధిలో దిగుబడి ఇచ్చే, తక్కువ నీటితో సాగు చేయగల కరువును తట్టుకునే పంటలను సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నామని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని సాగు విస్తీర్ణాన్ని నిర్ణయించుకోవాలని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా జొన్న, సజ్జ, రాగి, ఆముదం, కంది మొక్కజొన్న నల్ల మినుములు, నువ్వులు, ఉలవలు, అలసంద వంటి పంటలతో పాటు తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే కూరగాయల సాగుపై కూడా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. సమావేశంలో సాగునీటి, ఉద్యానవన, విద్యుత్, పశు సంవర్ధక శాఖల అధికారులు తమ శాఖల పరిస్థితులను కలెక్టర్ కు వివరించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.

అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించిన రైతు సూచనల కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతల పరిరక్షణలో

## వ్యూహాత్మక నైపుణ్యం అవసరం

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్‌లి

### సివిల్,ఆర్మ్డ్ రిజర్వ్, క్యూఆర్‌టీ బలగాలకు 'మాబ్ ఆపరేషన్ డ్రిల్' పై శిక్షణ



**జగిత్యాల అక్షితబ్యూరో:** శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా పరిరక్షించడం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు బలగాలు సమన్వయంతో వేగంగా స్పందించేలా తీర్చిదిద్దే లక్ష్యంతో సివిల్ పోలీసు, ఆర్మ్ రిజర్వ్, క్విక్ రెస్పాన్స్ టీమ్ సిబ్బందికి లి'మాబ్ ఆపరేషన్ డ్రిల్'లి పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ గ్రౌండ్ లో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు, అల్లర్లు, నిరసనలు, సామూహిక ఘర్షణలు వంటి



సందర్భాల్లో పోలీసు సిబ్బంది చట్టబద్ధంగా, సంయమనంతో, వ్యూహాత్మకంగా వ్యవహరించే నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు. పోలీసులు ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి, తగిన వ్యూహంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినప్పుడు సంయమనంతో వ్యవహరిస్తూనే, చట్టబద్ధంగా అల్లరి మూకలను అదుపు చేయాలి. నిరంతర సాధన ద్వారానే క్లిష్ట సమయాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించగలం అని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా తరచూ ఇలాంటి శిక్షణలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ శిక్షణలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు అనుసరించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి ప్రత్యక్ష అవగాహన కల్పించారు. లాఠీ డ్రిల్ ఎ ఫైరింగ్ గుంపులుగా చేరి అల్లర్లు సృష్టించే వారిని చెదరగొట్టే సమయంలో లాఠీఛార్జ్ చేసే విధానం, గ్యాస్ గన్ పేల్చే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. అల్లరి మూకలు ఆకస్మికంగా దాడికి దిగినప్పుడు, స్వీయ రక్షణ పాటిస్తూనే వారిని ఎలా నిలువరించాలనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తంరెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వేణు, సైదులు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్, రాజకుమార్, లక్ష్మీనారాయణ, ఎస్.ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని మహాధర్నా

**విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9, ఆర్ఆర్ యాక్ట్‌ను రద్దు చేయాలి**

**ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్ షిప్ లు ఇవ్వట్లేదు**

**పల్లగొర్ల మోదీరాందేవ్**





**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో రామన్నపేటలో మహా ధర్నా నాయకులకు పోలీసులకు వాగ్వాదం తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ గారి ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అక్కినపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు సురేష్, అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు. రామన్నపేట సుభాష్ సెంటర్లో మహాధర్నా రాస్తారోకో చేశారు విద్యార్థులు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి,, వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని



ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిలువున ముంచింది హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎంపి ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశం లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య,టి ఎస్ఎస్ఏ ఊరెళ్ళ మహేష్ బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు సురేష్, మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల అక్షితబ్యూరో:** జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపర్చేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్జెక్టుల వారీ వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని జ్ఞాన్ హైస్కూల్లో ఆంగ్లం సబ్జెక్టుకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన కలెక్టర్, శిక్షణ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ (ఆర్‌పీ) బోధనను తరగతి గదిలో కూర్చొని ప్రత్యక్షంగా వీక్షించి, ముఖ్యంగా 'కృత్రిమ మేధ' ను తరగతి గదిలో విద్యార్థుల అభ్యాసానికి ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చనే అంశంపై అందించిన శిక్షణను ఆసక్తిగా పరిశీలించారు. ఆంగ్ల భాష బోధనలో స్పోకెన్ ఇంగ్లీష్, విద్యార్థి–కేంద్రిత బోధనా పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కృత్రిమ మేధ ఆధారిత బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్





మాట్లాడుతూ.. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడంలో ఆధునిక బోధనా విధానాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి శిక్షణా అవకాశాలను ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్ అన్న

**వైద్య ఖర్చుల నిమిత్తం రూ,20,000/- వేల ఆర్థిక సహాయం**

**మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన పోతలపల్లి బాలస్వామి కుమారుడు చిన్న వయసులో క్యాన్సర్ బారిన పడ్డారు బాధితుడి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న దృష్టికి తీసుకువెళ్ల గా బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం 20,000/- వేల రూపాయల చెక్కుని బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం సభ్యులు మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ ,బిఆర్ఎస్ యూత్ నాయకులు సిద్ధమోని నరేష్ గౌడ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా జగన్నాథ రథయాత్ర

**ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ నగరంలో జగన్నాథ రథ యాత్ర కనుల పండుగగా వైభవంగా జరిగింది. ఇట్టి రథోత్సవానికి గౌరవ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లియెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంపి డికె అరుణతోలి కలిసి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రథాన్ని లాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్రమ్మలతో కూడిన రథయాత్ర ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో, పూరిలో నగరంలో జరుగుతుంది. అదే జగన్నాథ రథయాత్రలో , ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకుంటారని, అదే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అనేక పట్టణాలలో కూడా రథయాత్రలు నిర్వహించడం ఆనందదాయకమని ఆయన అన్నారు. మన పట్టణంలో కూడా గత కొన్ని సంవత్సరాలుగా రథయాత్రను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం నిర్వహించిన రథయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆయన అభినందించారు. జగన్నాథుని ఆశీస్సులు అందరికీ కలగాలని, మంచి వర్షాలు కురిసి రాష్ట్రంలోని రైతులకు మంచి పంటలు పండాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మద్ది యాదిరెడ్డి, ఇస్కాన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సఫాయి కార్మిక కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం...



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** సిద్దన్నపేట గ్రామం లో అనారోగ్యంతో కందికట్ల ఆగయ్య మాజీ సఫాయి కార్మికుడు పది సంవత్సరాల నుండీ పక్షవాతం తో బాధపడుతూ రాత్రి మరణించినాడు తన భార్య కూడా సపయి పని పనిచేస్తూ వృదురాలు అయిందని ఈ మధ్యకాలంలో విరమం తీసుకున్నది వాళ్ళ ఆర్థిక పరిస్థితులను మాజీ మంత్రి హరీష్ రావు కు బిఆర్ఎస్ నాయకులు తెలియజేయగా 5000 రూపాయలు తక్షణమే ఆర్థిక సాయం చేయగా ఆయన భార్య ఆగవ్వకు కు అందించమనీ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి మల్లేశం, టిఆర్ఎస్ కార్యకర్తలు బండి ప్రశాంత్, డాకూరి కోటేశ్వర్ రెడ్డి,గజ్జల ఎస్సతీష్ రెడ్డి దేవులపల్లి ఎల్లయ్య, వెంకట్, మల్లేశం సంపత్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి రథయాత్రలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరంలో ఇస్కాన్ మరియు శ్రీ రాధా గోవింద మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని జగన్నాథుని రథాన్ని భక్తులతో కలిసి లాగి రథయాత్రను ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రథంపై కొలువై ఉన్న శ్రీ



జగన్నాథ స్వామివారిని దర్శించుకోవడం ప్రతి భక్తుడి జన్మను ధన్యం చేస్తుందని పేర్కొన్నారు. జగన్నాథుని ఆశీస్సులు కరీంనగర్ నగర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నగరంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సోదరభావం, సద్భావన, ఆధ్యాత్మిక చైతన్యం మరింత పెంపొందుతాయని అన్నారు.నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీ జగన్నాథ రథయాత్ర భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ మహోత్సవం నగర ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు ఇస్కాన్ సంస్థ, నిర్వాహకులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

ఈ మహోత్సవంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావ్ కార్పొరేటర్లు, శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ ప్రతినిధులు, డాక్టర్ నరహరి దాస్, కన్న కృష్ణ , డాక్టర్ ఎన్. రాధాకృష్ణ రెడ్డి, డాక్టర్ ఇ. విజయేందర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, కెప్టెన్ వడ్ల మధుసూధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఇస్కాన్ నిర్వాహకులు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ముఖ్యమంత్రిని కలిసిన నారమాన్ ప్రదీప్



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవానికి బుధ వారం వచ్చిన సందర్భంగా 14 వ వార్డు కౌన్సిలర్ నారమాన్ బోయోజ్ సహకారంతో కొత్తకోట పట్టణ కాంగ్రెస్ ఎస్సి సెల్ సెక్రటరీ నారమాన్ ప్రదీప్ మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తకోటలో ఏండ్ల తరబడి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యను పరిష్కరించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్టంలో ప్రజాపాలన ద్వారా ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని మీ పాలన ఇలాగే కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కూడా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నారని కొత్తకోట మండలన్నీ ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రదీప్ తెలిపారు.

## లక్ష్మీపల్లి గ్రామంలో ప్రత్యేక డాక్టర్ల బృందం

### గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ ఆధ్వర్యంలో టిబి టెస్ట్ ఎక్స్-రే దగ్గు ఆయాసం ఉన్న వాళ్లకు ఉచితంగా స్కానింగ్



**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామం లో లక్ష్మిపల్లి గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచా యతీ ఆఫీస్ దగ్గర ప్రత్యేక డాక్టర్ల బృందం వచ్చి టిబి టెస్ట్ ఎక్స్-రే దగ్గు ఆయాసం ఉన్న వాళ్లకు స్కానింగ్ ఉచితంగా తీస్తున్నారు.లక్ష్మీపల్లి గ్రామంలో దగ్గు, ఆయాసం ఉన్నవారు ఎవరైనా సరే మీ యొక్క ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకుని గ్రామపంచాయతీ ఆఫీసు దగ్గరకు పోయి ఉచితంగా ఎక్స్-రే తీయించుకున్న వాళ్లకు ప్రాబ్లమ్స్ అక్కడే చెప్తారు. అప్పుడు మన దగ్గర సమీపంలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరకు పోయి ఉచితంగా చూయించుకోగలరు అని వారు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీపల్లి గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ వారి ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ గోవుల మురళి, వార్డు నంబర్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ గౌడ్, మహేష్ యాదవ్, భాస్కర్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, శేఖర్ యాదవ్, వెంకట రాముడు యాదవ్, ప్రత్యేక డాక్టర్స్ బృందం, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాన దేవుడా కరుణించు..



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** మైసంపల్లి గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. మహిళలంతా కలిసి నీళ్ల బిందెల చుట్టూ బతుకమ్మ ఆట ఆడుతూ వాన కాలం మొదలై రెండు నెలలు అవుతున్న వానలు పడకపోవడంతో గ్రామ దేవతలు శాంతించాలని జలాభిషేకం చేశామని సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని దేవుళ్ళను వేడుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి..



**భద్రాచలం అక్షిత న్యూస్ :** పట్టణ జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్లను నియమించాలని, పల్లె దవాఖానాకు పర్మినెంట్ డాక్టర్ ను నియమించాలని, ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి పల్లె దవాఖానాలో కాంటెంజెన్సీ పోస్టులను భర్తీ చేయాలని, పల్లె దవాఖానాలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి , పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలోని మారుతీ నగర్ ,కంబాలపాడు, కళ్యాణ మండపం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ (పల్లె దవాఖానా) లను సందర్శించి సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వేలో సిపిఎం బృందం దృష్టికి వచ్చిన సమస్యలపై నాయకులు మాట్లాడుతూ పాలకులు వైద్యానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పల్లె దవాఖానాల ద్వారా చిన్న పిల్లలకు, ప్రెగ్నెంట్ మహిళలకు టీకాలు దించటం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం తోపాటు షుగర్, బిపి, హెచ్ఐవి ,హెచ్ బి ఎస్ ఏ జి ,సికిల్ సకేమియా, హెచ్ బి హెచ్, ఆర్ బి ఎస్, సి పి జి ,మలేరియా,డెంగ్యూ మొదలగు 12 రకాల టెస్టులు చేయడం జరుగుతుందని అన్నారు. యాంటీ రాబిస్ టీకాలతోపాటు 98 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయని అన్నారు. ఫీల్డ్ వర్క్ చేసే ఆరోగ్య కార్యకర్తలు (హెల్త్ వర్కర్స్) పెరిగిన జనాభాకు అనుగుణంగా లేకపోవడం వలన ప్రైమరీ హెల్త్ సెంటర్ (పల్లె దవాఖాన) సేవలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందటం లేదని అన్నారు. అదేవిధంగా పల్లె దవాఖానాలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులతో పాటు కాంటెంజెన్సీ వర్కర్ పోస్టులను, స్వీపర్, హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. పల్లె దవాఖానాలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడ్ ( మీహూ)గా కాంట్రాక్ట్ ఔట్సోర్సులో పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్ కు ఉద్యోగ భద్రత లేదని వారికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పల్లె దవాఖానాలు వైద్య సేవలు మెరుగుపరిచే విధంగా పర్మినెంట్ డాక్టర్ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి.సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి కొలగాని రమేష్ ఎస్ అజయ్ కుమార్, దేవ గుప్త కనక శ్రీ, సిపిఎం 20వ వార్డు మెంబర్ ఇరప అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వెంటనే ఏకరూప దుస్తులు అందించాలి

### మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫారాలు) అందించకపోవడం అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనమని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇస్కిల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు సమయానికి యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, ఇతర అవసరమైన సామగ్రిని అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రెండు నెలలు పూర్తవుతున్నా విద్యార్థులకు యూనిఫారాలు అందకపోవడం వల్ల తల్లిదండ్రులు ఆర్థిక భారం మోయాల్సి వస్తోందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందేలా మెనూను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుడ్లు, పండ్లు, ఆకుకూరలు, పప్పు, పాలు వంటి పోషకాహార పదార్థాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అందించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వ్యకాస నాయకులు బల్గురి అంజయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ గన్నేబోయిన విజయభాస్కర్, సీఐటీయు మండల కార్యదర్శి గొరిగే సోములు నాయకులు గంటెపాక శివ కుమార్,మేడబోయిన శ్రీనివాస్,నీల ఐలయ్య,అప్పం సురేందర్, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.